సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025



suryachitramagazine@gmail.com



# టాలీవుడ్ రెస్టారెంట్స్










సూర్య చిత్ర
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025









**టాలీవుడ్?లో ఒక్కో సినిమాకు కోట్లలో పారితోషికం తీసుకుంటున్న మన స్టార్? హీరోలు.. ప్రత్యామ్నాయ వ్యాపారులు కూడా చేస్తున్నారు. వీరిలో చాలా మంది ఫుడ్? అండ్? రెస్టారెంట్లను నిర్వహిస్తున్నారు. మహేష్ బాబు నుంచి అల్లు అర్జున్ వరకు చాలామంది స్టార్ హీరోలు రెస్టారెంట్ బిజినెస్ లో ఉన్నారు.**

సెలబ్రిటీలు ఓవైపు సినిమాలు, మరోవైపు యాడ్స్ లాంటివి చేస్తూ రెండు చేతులా సంపాదిస్తారు. ఇక మరి కొంతమంది హీరోలు ఇవి మాత్రమే కాకుండా బిజినెస్ లోకి కూడా అడుగు పెట్టి మరింత కూడబెట్టుకుంటారు. హైదరాబాద్లో ఫుడ్ ఎంత పాపులరో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే ఇప్పటిదాకా పలువురు స్టార్ హీరోలు భోజనం ప్రియుల కోసం రెస్టారెంట్లను ఓపెన్ చేసిన సంగతి తెలిసిందే. ఇలా ఫుడ్ బిజినెస్ లో మహేష్ బాబు నుంచి మొదలు పెడితే నాగార్జున, రానా దగ్గుబాటి వంటి స్టార్ హీరోలు రెస్టారెంట్ బిజినెస్ లో రాణిస్తున్నారు.




# టాలీవుడ్ రెస్టారెంట్స్

## మహేష్ బాబు నుంచి అల్లు అర్జున్ వరకు...!

### నితిన్? ఫస్ట్?

సినీ ప్రముఖులు తమ ఆదాయాన్ని వ్యాపారాల్లోకి మళ్లించడం మామూలే. వాళ్లను ప్రధానంగా ఆకర్షించేది రెస్టారెంట్ బిజినెస్సే. యువ కథానాయకుడు నితిన్ కూడా ఆ బాటలోనే నడిచాడు. ప్రముఖ స్టైలిస్ట్.. తన ఫ్రెండ్ అయిన నీరజ కోనతో కలిసి మాదాపూర్లో 'టి గ్రిల్' పేరుతో రెస్టారెంట్ ఆరంభించాడు నితిన్. కేవలం కొన్ని రోజుల్లోనే ఈ రెస్టారెంట్ బాగా పాపులర్ అయిపోయింది. భిన్నమైన.. ఆహ్లాదకరమైన యాంబియన్స్.. టేస్టీ ఫుడ్ వల్ల ఈ రెస్టారెంట్ ఇన్ స్టంట్ హిట్టయిపోయింది. నితిన్ ఎక్కణ్నుంచి పట్టుకొచ్చాడో కానీ.. చెయ్యి తిరిగిన చెఫ్స్ ను తీసుకొచ్చి రెస్టారెంట్ బాధ్యతల్ని అప్పగించాడు. వాళ్లు చేస్తున్న ఐటెమ్స్.. కస్టమర్లను మళ్లీ మళ్లీ రెస్టారెంటుకు బాగానే రప్పిస్తున్నాయి. చాలామంది సినీ ప్రముఖులకు ఇప్పుడు నితిన్ రెస్టారెంట్ రెగులర్ మీటింగ్ ప్లేస్ అయిపోయింది. మాదాపూర్ చుట్టూ ఉండే యూత్ కూడా నితిన్ రెస్టారెంటు వైపే చూస్తున్నారు. సాఫ్ట్ వేర్ జనాల్ని 'టి గ్రిల్' బాగా ఆకర్షిస్తున్నట్లు సమాచారం. ఆరంభమైన కొన్ని రోజులకే మంచి ఫ్లోటింగ్ తెచ్చుకున్న 'టి గ్రిల్'.. రోజూ కస్టమర్లతో కళకళలాడుతోంది. ఈ రెస్టారెంట్ నితిన్ పెట్టాడనో.. సెలబ్రెటీలు వస్తారనో.. మొదట్లో జనాలు పెద్ద ఎత్తున రావచ్చేమో కానీ.. కస్టమర్లను నిలబెట్టేది మాత్రం వంటకాల రుచే. ఆ విషయంలో 'టి గ్రిల్'కు ఢోకా లేనట్లే ఉంది. సిటీలో ఎక్కడ కొత్త రెస్టారెంట్ పడ్డా వెళ్లి టేస్ట్ చేసి వచ్చే ఓ ఫిల్మ్ క్రిటిక్.. 'టి గ్రిల్'లో వంటకాలు సూపర్బ్ అని.. ఈ మధ్య కాలంలో ఇంత ఫుల్లుగా తాను ఎక్కడా తినలేదని కితాబివ్వడం విశేషం.





### మహేష్ బాబు - ఏఎన్ రెస్టారెంట్...

సూపర్‌స్టార్ మహేష్ బాబు తన భార్య నమ్రత శిరోద్కర్ తో కలిసి ఏఎన్ అనే రెస్టారెంట్ ను ఓపెన్ చేశారు. ఈ రెస్టారెంట్ బంజారాహిల్స్ లో ఉంది. మహేష్ బాబు రెస్టారెంట్లో యాంబియెన్స్ అదిరిపోతుందని చెప్పాలి.

### నాగార్జునకు కూడా ఓ రెస్టారెంట్

టాలీవుడ్ కింగ్ నాగార్జున ప్రస్తుతం ఏడాదికో సినిమాతో ప్రేక్షకులను పలకరిస్తున్నారు. గత ఏడాది ఆయన చేసిన 'నా సామి రంగ' మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది 'కుబేర' మూవీతో ఆయన ప్రేక్షకులు ముందుకు రాబోతున్నారు. ఇక నాగార్జున 'ఎన్ గ్రిల్ అండ్ ఎన్ ఏషియన్' అనే కాస్ట్లీ రెస్టారెంట్ కు యజమాని. ఆయన రెస్టారెంట్ కూడా హైదరాబాద్లోని బంజారాహిల్స్ లోనే ఉంది. ఇటాలియన్, కాంటినెంటల్, పాన్ ఆసియన్, యూరోపియన్ వంటకాలు ఇక్కడ స్పెషల్.

### రానా దగ్గుబాటి - సాన్కుబరీ - బార్ అండ్ కిచెన్

టాలీవుడ్ హల్క్ గా పేరు తెచ్చుకున్న రానా దగ్గుబాటి సినిమాల కంటే ఎక్కువగా బిజినెస్ పైనే ఫోకస్ చేస్తున్న సంగతి తెలిసింది. ఇటీవల కాలంలో ఆయన నిర్మాతగా చేస్తున్న సినిమాలే ఎక్కువగా ఉన్నాయి. ఇక ఈ హీరో కూడా ఓ రెస్టారెంట్ ని ఓపెన్ చేశారు. హైదరాబాద్లోని జూబ్లీహిల్స్, ఫిలింనగర్ లో ఈ 'సాన్కుబరీ - బార్ అండ్ కిచెన్' కాస్ట్లీ రెస్టారెంట్ ఉంటుంది. మరో ఇంటరెస్టింగ్ విషయం ఏమిటంటే రానా ఫ్యామిలీ పాత ఇల్లే ఈ రెస్టారెంట్. దాన్ని రెన్నోవేట్ చేసి, ప్రైవేట్ డైనింగ్ రూమ్ లు, ఒక ప్రైవేట్ బార్ గా తీర్చిదిద్దారు. లోపల మొత్తం అందమైన కళాకృతులు, స్టాండింగ్ ఆర్ట్ వర్క్ తో చూడడానికి అద్భుతంగా ఉంటుంది.

### ఆనంద్ దేవరకొండ - గుడ్ వైబ్స్ ఓన్లీ కేఫ్

విజయ్ దేవరకొండ ఓవైపు స్టార్ హీరోగా రాణిస్తుంటే, మరోవైపు ఆయన తమ్ముడు ఆనంద్ దేవరకొండ 'గుడ్ వైబ్స్ ఓన్లీ కేఫ్'ని ఓపెన్ చేశారు. అన్నదమ్ములు ఇద్దరూ దీనికి యజమానులుగా వ్యవహరిస్తున్నారు. ఇందులో బర్గర్, పిజ్జా, పాస్తా, టర్కిష్ ఎగ్స్ లాంటి స్పెషల్ మెనూ ఉంటుంది. అలాగే కూర్గ్ గురించి తెప్పించిన స్పెషల్ బీన్స్ తో ఇక్కడ కాఫీ చేస్తారు. ఇది ఖజాగూడాలో ఉంది.

### నాగచైతన్య క్లౌడ్ కిచెన్ - షోయు

నాగచైతన్య రెస్టారెంట్ లో థాయ్ కర్రీస్, బావోస్, సుషీ, సూప్‌లు, రైస్, నూడుల్స్ వంటి పాపులర్ పాన్ ఏసియన్ వంటకాలు ఉంటాయి. షోయు హైదరాబాద్‌లోని మొట్టమొదటి గౌర్మెట్ పాన్-ఆసియన్ క్లౌడ్ కిచెన్‌లలో ఒకటి. ఇది మాదాపూర్ లో ఉంది.

### షోయు

హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన పాన్-ఆసియన్ రెస్టారెంట్లలో షోయు ఒకటి. ఇది మాదాపూర్‌లో ఉంది. ఈ రెస్టారెంట్ అక్కినేని నాగ చైతన్యకు చెందినది. ఇందులో

మిగతా 3వ పేజీలో...

## ఆనంద్ దేవరకొండ – గుడ్ వైబ్స్ ఓన్లీ కేఫ్

విజయ్ దేవరకొండ ఓవైపు స్టార్ హీరోగా రాణిస్తుంటే, మరోవైపు ఆయన తమ్ముడు ఆనంద్ దేవరకొండ 'గుడ్ వైబ్స్ ఓన్లీ కేఫ్'ని ఓపెన్ చేశారు. అన్నదమ్ములు ఇద్దరూ దీనికి యజమానులుగా వ్యవహరిస్తున్నారు. ఇందులో బర్గర్, పిజ్జా, పాస్తా, టర్కిష్ ఎగ్స్ లాంటి స్పెషల్ మెనూ ఉంటుంది. అలాగే కూర్గ్ గురించి తెప్పించిన స్పెషల్ బీన్స్ తో ఇక్కడ కాఫీ చేస్తారు. ఇది ఖజాగూడాలో ఉంది.

థాయ్ కర్రీలు, డిమ్‌సమ్స్, బావోస్, సుషీ, సూప్స్, నూడుల్స్ వంటి ఆసియన్ వంటకాలను ఇక్కడ రుచి చూడొచ్చు.

## అల్లు అర్జున్ – బఫెలో వైల్డ్ వింగ్స్

ఇకాన స్టార్ అల్లు అర్జున్ ప్రముఖ అమెరికన్ స్పోర్ట్స్ బార్ అండ్ గ్రిల్ అయిన 'బఫెలో వైల్డ్ వింగ్స్'లో పెట్టుబడి పెట్టారు. దీన్ని 'వి డబ్స్' అని కూడా






పిలుస్తారు. ఈ రెస్టారెంట్లో లాంజ్ ప్లేస్ అద్భుతంగా ఉంటుంది అలాగే ఇందులో బిగ్ ఎల్ఈడి టీవీలు, సిగ్నేచర్ మెనూలు, చికెన్ వింగ్స్ తో పాటు అద్భుతమైన వంటకాలు అందుబాటులో ఉంటాయి. ఈ రెస్టారెంట్ జూబ్లీ హిల్స్ లో ఉంది.

## సందీప్? కిషన్? వివాహ భోజనంబు

టాలీవుడ్? యంగ్? హీరో సందీప్? కిషన్? కూడా హొటల్? బిజినెస్?లో రాణిస్తున్నాడు. ఆయన వివాహ భోజనంబు పేరుతో రెస్టారెంట్? ప్రారంభించిన విషయం తెలిసిందే. హైదరాబాద్?లో పలు ప్రాంతాల్లో ఈ హొటల్? నడుస్తున్నది. అంతేకాకుండా ఆశ్రమాలతో పాటుగా రోడ్? సైడ్? ఉండే పేదలకు ఈ రెస్టారెంట్ ద్వారా నెలకు రూ. 4 లక్షల ఫుడ్? పంపిణీ చేస్తున్నారు.

## బీంజ్? కాఫీ షాప్?

శర్వానంద్ ప్రారంభించిన ఈ కేఫ్ జూబ్లీహిల్స్ ఉంది. ఇందులో విభిన్న రకాల కాఫీలు, టీస్తో పాటు అరటికాయ బజ్జి, మిర్చి బజ్జి, పునుగులు వంటి స్నాక్స్ లభిస్తాయి.








## ఉలవచారు

ప్రముఖ దర్శకుడు సురేందర్ రెడ్డి న్వయంగా నిర్వహిస్తున్న ఈ రెస్టారెంట్ ఉలవచారు బిర్యానీకి ప్రసిద్ధి చెందింది. తెలంగాణ, ఆంధ్ర స్టైల్ వంటకాలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ. ఈ రెస్టారెంట్ జూబ్లీహిల్స్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఉన్నాయి.



## మాయాబజార్

సినీ నటుడు శశాంక్ స్వయంగా ప్రారంభించిన ఈ రెస్టారెంట్ పేరు వినగానే క్లాసిక్ తెలుగు సినిమాను గుర్తుచేస్తుంది. ప్రత్యేకంగా దక్షిణాది వంటకాలు ఇక్కడ లభిస్తాయి. ఇది హైదరాబాద్‌లోని కర్ణానాలో ఉంది.

## ఆరంభం రకుల్ ప్రీత్ సింగ్

కన్నడలో గిల్లీ సినిమాతో అరంగేట్రం చేసి, తెలుగులో పెద్ద స్టార్ అయిన రకుల్ ప్రీత్, మాధాపూర్‌లో 'ఆరంభం' అనే రెస్టారెంట్‌ని నడిపిస్తుంది.









మాళవిక మోహనన్ ఈ కేరళకుట్టి గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ భామ 'ది రాజాసాబ్'లో ప్రభాస్‌తో కలిసి నటిస్తుంది. ప్రభాస్ గురించి చేసిన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ప్రభాస్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. బాహుబలి నుంచి తాను ప్రభాస్‌కు పెద్ద అభిమానినని, అప్పటి నుంచి ఆయనతో కలిసి పని చేయాలని కలలు కన్నానని మాళవిక చెప్పారు. 'ది రాజాసాబ్' షూటింగ్‌లో ప్రభాస్‌ను చూసి తాను ఆశ్చర్యపోయానని పేర్కొన్నారు. అంత పెద్ద స్టార్ చాలా నార్మల్‌గా, సపోర్టివ్‌గా ఉండటం, సెట్‌లో ఉన్న అందరితో సరదాగా గడపడం, టీమ్ మొత్తానికి మంచి ఫుడ్ పంపించడం, దగ్గర ఉండి బిర్యానీ తినిపించడం వంటివి చూసి తాను ఆశ్చర్యపోయానని తెలిపారు. 'నిజంగా ప్రభాస్ చాలా స్వీట్' అంటూ మాళవిక మోహనన్ ప్రభాస్‌ను ప్రశంసించారు. ప్రభాస్ ఎక్కడున్నా ఎవరికన్నా నచ్చుతాడు అందుకే కదా రాజు ఎక్కడున్నా రాజే అని అంటారు అని సోషల్ మీడియాలో వరుస కామెంట్లు పడుతున్నాయి.



గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద నీలిమ గుణ నిర్మాణంలో గుణ శేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'యుఫోరియా'. నూతన నటీనటులు, సీనియర్ యాక్టర్స్ కాంబోలో గుణ శేఖర్ ఓ ట్రెండీ టాపిక్ మీద ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నేటి సమాజాన్ని ప్రతిబింబించేలా సాగే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ తాజాగా పూర్తయింది. ఈ మేరకు మేకర్లు అప్డేట్ ఇచ్చారు. యుఫోరియా షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. యుఫోరియా టైటిల్ గ్లింప్స్, కాన్సెప్ట్ తెలియజేసేలా వదిలిన వీడియో అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో విఘ్నేశ్ గవిరెడ్డి టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండగా సీనియర్ నటి భూమిక ఇందులో ముఖ్య పాత్రలో కనిపించబోతోన్నారు. సారా అర్జున్, నాజర్, రోహిత్, లిఖిత యలమంచలి, పృథ్వీరాజ్ అడ్డాల, కల్పలత, సాయి శ్రీనిక రెడ్డి వంటి వారు ఇతర పాత్రల్లో నటించారు. షూట్ పూర్తి అంటూ మహా శివరాత్రి సందర్భంగా మేకింగ్ వీడియోను విడుదల చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను చిత్రయూనిట్ ప్రారంభించింది. ఇక త్వరలోనే ఈ మూవీని ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు.





# ఎన్టీఆర్ వంటి ఎందరినో తెలుగు తెరకు పరిచయం చేసిన కృష్ణవేణి



**విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు, గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు, గాయని పి. లీలా వంటి ఎంతోమందిని తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసిన అలనాటి తొలితరం కథానాయకి, నటి, నిర్మాత సి. కృష్ణవేణి (101) 16 ఫిబ్రవరి 2025 ఆదివారం తెల్లవారు ఝూమున 4 గంటలకు హైదరాబాద్ ఫిల్మ్ నగర్ లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. వయోభారం వల్ల ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని సిటీన్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అలనాటి తెలుగు చలనచిత్ర నాయకి, నిర్మాత, గాయని, ప్రతిభకల అనేక మందికి తెలుగు తెరకు పరిచయం చేసిన సహృదయం కల చక్కటి నటీమణి శ్రీమతి కృష్ణవేణి.**

విశేషం ఏమంటే కేవలం కథానాయిక పాత్రలే కాకుండా భిన్నమైన పాత్రలను చేయాలని కృష్ణవేణికి ఉండేది. ఆమె 'తిరుగుబాటు' అనే సినిమాలో వ్యాంప్ పాత్రను పోషించారు.

**వివాహం...** కృష్ణవేణి కథానాయకిగా ఉన్నతస్థానంలో ఉన్న సమయంలోనే నిర్మాత మీర్జాపురం రాజా (మేకా రంగయ్య)ని వివాహం చేసుకున్నారు. ఆ తరువాత భర్తతోకలిసి చాలా చిత్రాలు నిర్మించారు. నటిగా, నిర్మాతగా బహుముఖంగా రాణిస్తున్నప్పటికీ మన సంప్రదాయాలకు పెద్ద పీఠ వేస్తూ జానపద గీతాలకు కృష్ణవేణి ప్రాధాన్యత ఇచ్చేవారు. 1942లో కృష్ణవేణి, మీర్జాపురం రాజా దంపతులకు అనూరాధాదేవి జన్మించారు. కృష్ణవేణి స్వయంగా తన కుమార్తె మేకా రాజ్యలక్ష్మీ అనురాధ పేరు మీదుగా ఎంఆర్‌ఏ ప్రొడక్షన్స్‌ను స్థాపించారు. సొంత బ్యానర్‌లో మనదేశం (1949), లక్ష్మమ్మ (1950), దాంపత్యం (1957), గొల్లభామ (1947), భక్త ప్రహ్లాద (1942) వంటి చిత్రాలను నిర్మించారు.

1949లో తెలుగు సినిమా చరిత్రలో మైలురాయిగా నిలిచిన మనదేశం చిత్రాన్ని బెంగాలీ భాషలో వచ్చిన 'విప్రదాసు' నవల ఆధారంగా రూపొందించారు. ఈ చిత్రం ద్వారానే విశ్వవిఖ్యాత డాక్టర్ నందమూరి తారక రామారావును వెండితెరకు పరిచయం చేశారు. ఈచిత్రం ద్వారనే మరో మహానటుడు ఎస్వీ రంగారావును, అమరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావులను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఆ తర్వాత పి. లీల, జిక్కీ ఇత్యాది గాయనీమణులను, దర్శకుడిగా ఎర్రా అప్పారావును ప్రేక్షకుల ముందుకు కృష్ణవేణి తీసుకొచ్చారు. 1957 లో కృష్ణవేణి నిర్మాతగా తీసిన చివరి చిత్రం దాంపత్యంతో మరో సంగీత దర్శకుడు రమేష్ నాయుడును తెలుగు సినిమాకు పరిచయం చేశారు. ఎంతో మంది నటీనటులు, దర్శకులను తెలుగు చిత్ర సీమకు పరిచయం చేసిన ఘనత కృష్ణవేణికి దక్కుతుంది. కృష్ణవేణి పుస్తకాలతో పాటు కథలను కూడా బాగా చదివేవారు. కథ, సంగీతం ఇత్యాది ప్రతి అంశంలో ఆమె ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతూ భర్తతో పాటు స్టూడియో బాధ్యతలు కూడా చూసుకునేవారు.

**ఎన్టీఆర్‌కు తొలి సినిమా అవకాశమిచ్చిన కృష్ణవేణి...** ఎన్టీఆర్ మద్రాసు వెళ్లిన పిదప ఎల్వీ ప్రసాద్ అప్పటి ప్రముఖ నటి, నిర్మాత కృష్ణవేణిని పరిచయం చేశారు. ఆమె ఎన్టీఆర్‌ను తమ సినిమాలో తీసుకుంటున్నట్లు అభినందించి రెండు వేల రూపాయల పారితోషికం ఇస్తామని, ప్రస్తుతం రూ. 250 చెక్కును అడ్వాన్స్‌గా తీసుకోమని ఇచ్చారు. ఏ ముహూర్తాన కృష్ణవేణి ఎన్టీఆర్‌కు ఆ మొత్తం అందించారో కానీ తరువాతి రోజుల్లో సూపర్ స్టార్ గా దక్షిణాదిలోనే అత్యధిక పారితోషికం పుచ్చుకొనే స్థాయికి ఎన్టీఆర్ చేరారు. అందుకే కృష్ణవేణిది లక్కీ హ్యాండ్ అని అప్పటి సినీ జనం అంటూ ఉండేవారు. అంతేకాకుండా సినిమా నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టాలని అనుకునే వాళ్లకు కృష్ణవేణి చేతుల మీదుగా డబ్బులు తీసుకుంటే కలిసొస్తుందని బాగా నమ్మేవారు. ఆ నమ్మకంతోనే చాలా మంది హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని కృష్ణవేణి నివాసానికి వచ్చి మరీ ఆమెను ప్రత్యేకంగా పరామర్శించి వెళ్లేవారు.

42) వంటి చిత్రాలను నిర్మించారు. కుమార్తె పేరుతో ఎం. ఆర్.ఎ. అనే బ్యానర్ ను స్థాపించి ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో కృష్ణవేణి 'మనదేశం' చిత్రాన్ని నిర్మించారు. భర్త ద్వారా కృష్ణవేణి స్థాపించిన సంస్థ జయా పిక్చర్స్. ఆ తరువాతి కాలంలో దీన్ని శోభనాచల స్టూడియోస్‌గా నామకరణం చేశారు. ఆమె కుమార్తె అనూరాధాదేవి తల్లి అడుగుజాడల్లో నడుస్తూ తరవాతి కాలంంలో పలు విజయవంతమైన 17 చిత్రాలను నిర్మించారు. శ్రీవారి ముచ్చట్లు, రాముడు కాదు కృష్ణుడు, రాముడే రావణుడైతే, ఇల్లాలే దేవత, ఆలయదీపం ఇత్యా చిత్రాలను అనూరాధ నాడు నటీనటులకు కృష్ణవేణి జీతం రూపంలో డబ్బులిచ్చేవారు. మనదేశం చిత్రానికి ఎల్వీ ప్రసాద్‌కు 15 వేల రూపాయలిచ్చిన కృష్ణవేణి 'చక్రధారి' చిత్రానికి నాగయ్యకు అత్యధికంగా 90 వేల రూపాయలు జీతంగా ఇచ్చారు. అలాగే 'కీలుగుర్రం' సినిమాకు అక్కినేనికి 10 వేలు ఇచ్చారు. ఆ డబ్బుతో నాగేశ్వర్‌రావు తొలిసారిగా కారు కొనుక్కోవడం విశేషం.

అలా ఎన్టీఆర్‌కు తొలి అవకాశాన్ని తొలితరం నిర్మాత, నటి కృష్ణవేణి ద్వారా 'మనదేశం' చిత్రంలో వచ్చింది. ఎన్టీఆర్‌ను తెలుగు తెరకు పరిచయం చేసిన కృష్ణవేణి గురించి ఈతరం వారికి కొంతైనా తెలియాల్సిన అవసరం ఉంది. ఆరోజులో స్టార్‌డమ్ ఉన్న హీరోయిన్ కృష్ణవేణి, ఆమె గాయని కూడా. ఆ తరువాత నిర్మాతగా మారారు. రాజమహేంద్రవరానికి చెందిన కృష్ణవేణి నాలుగేళ్ల వయస్సులోనే రామదాసు నాటికలో కమలపాత్రలో నటించారు. అది చూసిన దర్శకుడు సి. పుల్లయ్య సతీ అనసూయ పాత్రలో కృష్ణవేణిని తీసుకున్నారు. అలా సినీ రంగంలో అడుగు పెట్టిన ఆమె 13 సంవత్సరాలకు కథానాయకిగా మారారు. 'గొల్లభామ' చిత్రంలో కృష్ణవేణి అందచందాలకు ఆ కాలంలో ప్రేక్షకులు నీరాజనం పట్టారు. ఆమె 1936లో అనసూయ, 1937లో తుకారాం, 1938లో కచదేవయాని చిత్రాలలో నటించారు.

(మిగతా వచ్చేవారం)

సూర్య చిత్ర
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025



# ఆరుద్ర తెలుగు సాహిత్యంలో ఆయనది ప్రత్యేక ముద్ర

**ప్రముఖ సినీ కవి ఆరుద్ర శత జయంతి సంవత్సర ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం**



**తెలుగు సాహితీరంగంలో, సినీరంగంతో పాటు ప్రజల హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించుకున్న కవి ఆరుద్ర. వీరి అసలు పేరు భాగవతుల సదాశివ శంకరశాస్త్రి. ఆరుద్ర అనేది వారి కలం పేరు. అభ్యుదయ కవిగా శ్రీశ్రీ తరువాత యువతరంపై తనదైన శైలిలో ప్రభావం చూపిన కవి ఆరుద్ర. కవి, రచయిత, సినిమారంగ ప్రముఖుడు, అభ్యుదయ సాహిత్యోద్యమ నాయకుడు, కాలమిస్టు, పలు భాషలు తెలిసిన వ్యక్తి, సాహిత్య చరిత్ర పరిశోధకుడు, నృత్య కళాశాలలో బోధకుడు ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రసిద్ధి చెందిన ఆరుద్ర 31 ఆగస్టు 1925లో విశాఖపట్నంలో భాగవతుల ఇంట జన్మించారు. ఆరుద్ర అసలు పేరు భాగవతుల సదాశివ శంకర శాస్త్రి. అనేక కలం పేర్లను వాడుతూ చివరకు ఆరుద్రగా స్థిరపడ్డారు.**

ఆరుద్ర బాల్యం నుండి గేయాలు, పద్యాలు రాసేవారు. పెద్దపెద్ద గ్రంథాలు, కావ్యాలు చదివేవారు. చిరుప్రాయంలోనే నిఘంటువులపై పట్టు సాధించారు. విశాఖపట్నం ఎ.వి.యన్. కళాశాల ఉన్నత పాఠశాలలో, తర్వాత విజయనగరంలోని యం.ఆర్.కళాశాలలో ఆరుద్ర విద్యాభ్యాసం చేశారు. ఆయన ఫోటోగ్రాఫర్‌గా విశాఖపట్నంలో కొత్త జీవితాన్ని ప్రారంభిం చారు. తండ్రి నరసింగరావు సాహిత్యాభిలాషి కావడంతో కనిపించిన పుస్తక మల్లా తెచ్చేవారు. వాటిని యువప్రాయంలో ఉన్న ఆరుద్ర ఎప్పటికప్పుడు చదువుతుండేవారు. ఆరుద్ర మేనమామ మహాకవి శ్రీశ్రీ. విశాఖ రీడింగు రూములో పుస్తకాలన్నీ శ్రీశ్రీ చదివేసి ఆరుద్రతో కూడా చదివించారు. ఆ విధంగా 13 ఏళ్ల వయసులోనే ఆరుద్ర కవిత్వ రచన మొదలెట్టారు. ఆరుద్ర 13వ ఏట రాసిన తొలి కవిత "నాకలలో.."1939లో "చిత్రగుప్త" వారపత్రిక ద్వారా వెలుగుచూసింది. కొడవటిగంటి కుటుంబరావు ఆయనలో సాహిత్య ప్రతిభకు పదును పెట్టారు. చాగంటి సోమయాజులు మార్క్సిజాన్ని మేధోగతం చేసుకోవ డానికి ఉత్ప్రేరకంగా పనిచేశారు. 1942లో సెట్టి ఈశ్వరరావు సిఫార్సుపై ఆరుద్ర కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం స్వీకరించి పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు. తిండి కొరతను నివారించేందుకు దొంగ నిల్వలు వెలికి తీసేందుకు ఆయన ఉద్యమించారు. చిత్రపరిశ్రమకు రాకముందు క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో చదువుకు స్వస్తి పలికి ఆరుద్ర ఉద్యోగ ప్రస్థానంలో తొలి అడుగు బొంబాయిలోని 'రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్' లో గుమాస్తాగిరి, విశాఖలో హార్బర్‌లో గుమాస్తాగా, లైకోగ్రాఫ్ స్టూడియోలో ఫోటోగ్రాఫర్‌గా పలు ఉద్యోగాలను 1943 నుండి 1947 చేసినప్పటికీ ఎక్కడా ఇమడలేక పోయారు.

**వివాహం...** ఆరుద్ర రామలక్ష్మిని వివాహం చేసుకుంటున్నానని శ్రీశ్రీ కి చెప్పారు. కాస్త బాధగానే ఆనందం వ్యక్తం చేసారు శ్రీశ్రీ. 1955 ఏప్రిల్‌లో దర్శక దిగ్గజం హెచ్.ఎం.రెడ్డి, శ్రీశ్రీలే సాక్షులుగా అరవై రూపాయల ఖర్చుతో జర్నలిస్టు కె. రామలక్ష్మి రిజిస్టరు వివాహం చేసుకున్నారు ఆరుద్ర. ఆమె కమ్యూనిస్టు కాకున్నా దంపతులిద్దరూ హేతువాద భావాలనే కొనసాగించారు. ఆరుద్ర, రామలక్ష్మిదంపతులకు ఐదుగురు కుమార్తెలు. వారి పేర్లు విజయ, త్రివేణి, కవిత, లలిత, వాసంతి. ఆరుద్ర భార్య కె. రామలక్ష్మి కూడా పేరున్న రచయిత్రి. ఆరుద్ర వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూస్తే ఆయనను ప్రభావితం చేసిన వ్యక్తులు ఇద్దరు. ఒకరు మేనమామ శ్రీశ్రీ. రెండవవారు భార్య కె.రామలక్ష్మి. 1954లో ఆరుద్రతో ఈమె వివాహం జరిగింది. రామలక్ష్మి ఆరుద్ర రచనలకు మొదటి విమర్శకురాలు. ఆవిడ అనేక విమర్శనాత్మక వ్యాసాలు రాశారు. కథలో స్త్రీవాదం వినిపిస్తూ తెలుగు సాహితీ రంగానికి ఎనలేని సేవ చేశారు. ఆరుద్ర రాసిన సినీ పాటలే కాదు, చారిత్రక పరిశోధనల్లోనూ రామలక్ష్మి సహాయ సహకారాలు ఉండేవి. పురాణ కథలకు సంభాషణలు సమకూర్చడంలోనూ, పాటలు రాయడంలోనూ తనకు తానే సాటి అనిపించుకున్న ఆరుద్ర ఒక సందర్భంలో మాట్లాడుతూ అందుకు కారణం రామలక్ష్మి సహకారమే అని చెప్పారు. ఆరుద్ర జీవిత నాయికగా వెలిగిన రామలక్ష్మి 3 మార్చి 2023న తుదిశ్వాస విడిచారు.


**సాహితీ ప్రస్థానం...**ఆరుద్ర బాల్యమిత్రుడు బుచ్చి కొండ సహాయంతో 'ఢంకా' పత్రికలో ప్రూఫ్ రీడర్‌గా పనిచేశారు. చాలీచాలని జీతంతో తంటాలు పడుతూనే న్యాపతి నారాయణమూర్తి ఆరంభించే పత్రికలో ఉద్యోగం కోసం తరచూ ఆయనను కలిసేవారు. పత్రిక ఆరంభం ఆలస్యమవసాగింది. ఈలోగా ఆరుద్ర ప్రతిభను గుర్తించిన న్యాపతి నారాయణమూర్తి ఆరుద్రను తనకు బాగా పరిచయమున్న రాజరాజేశ్వరీ కంపెనీ వారికి పరిచయం చేసి కథావిభాగంలో ఉద్యోగం ఇప్పించారు. 1946 లో చెన్నై వచ్చిన ఆరుద్ర కొంతకాలం పాటు చాలా కష్టాలు అనుభవించారు. తినడానికి తిండిలేక పానగల్ పార్కులో నీళ్ళు త్రాగి కడుపు నింపుకోవల్సి వచ్చిన సందర్భాలున్నాయని ఆరుద్ర అప్పట్లో చెప్పుకున్నారు. ఈ కష్టాలన్నీ ఆరుద్ర సాహిత్య సేవకు అడ్డం రాలేదు. త్వమేవాహంతో మొదలుపెట్టి వందలాదిగా గేయాలు, గేయ నాటికలు, కథలు, నవలలు, సాహిత్య పరిశోధక వ్యాసాలు, వ్యంగ వ్యాసాలు, పుస్తకాలకు పీఠికలు, పుస్తకాలపై విమర్శలు ఇవన్నీ కాక తన అసలు వృత్తి సినీ గీత రచన ఇంత వైవిధ్యంగల సాహిత్యోత్పత్తి చేసిన ఆధునికుడు మరొకడు కనబడరు అంటే అతిశయోక్తి కాదు. ఆరుద్రకు సినిమాలంటే చాలా మక్కువ. రోజుకో ఆంగ్ల చిత్రన్ని చూసేవారు. వాటిలో కౌబాయ్ చిత్రాలు అధికంగా ఉండేవి. 1947లో మద్రాసుకు మకాం మార్చి ఏడాది పాటు అక్కడి నుంచి వెలువడే 'ఆనందవాణి' వారపత్రికకు సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారు. ఈ పత్రికలో శ్రీశ్రీ, చిత్తూరు బాలాజీ ఆరుద్ర వ్రాసిన కవితలు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించాయి. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆరుద్ర ఆ సంస్థ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆరుద్ర మహాకవి శ్రీశ్రీ గారికి వేలువిడిచిన మేనల్లుడు. శ్రీశ్రీ కంటే ఆరుద్ర 14 సంవత్సరాల చిన్నవారు. రచయిత చాగంటి సోమయాజులు (చాసో) మార్క్సిస్టు భావాలను నూరిపోశాడని, ఆరుద్ర కవితాధోరణిలో శ్రీశ్రీ ప్రభావం కొంతవరకు ఉందని సాహితీ విమర్శకులు అంటారు. తెలుగు సాహిత్యాకాశంలో శ్రీశ్రీ, ఆరుద్రలు సూర్య చంద్రులని చెప్పవచ్చు. భావ కవిత్వంతోనో, సంప్రదాయ వాదంతోనో బయలుదేరిన కొందరిలా గాక ఆరుద్ర అభ్యుదయ కవిగానే ప్రస్థానం ప్రారంభించారు.

**సినీ ప్రస్థానం...** 1950లో కదరు నాగభూషణం నిర్మించే రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీలో చేరడంతో ఆరుద్ర సినీరంగ ప్రస్థానం ప్రారంభమైంది. సినిమా కవిగా ఆరుద్ర జనరంజక గీతాలు అనేకం రాశారు. రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీ అధినేత దర్శక నిర్మాత కదరు నాగభూషణం అప్పట్లో సౌదామిని అనే జానపద చిత్రాన్ని తెలుగు, తమిళ భాషలలో రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సహాయ దర్శకుడిగా, రచయితగా సినిమాకు కావలసిన హంగులన్నీ ఆరుద్ర సమకూర్చి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ కంపెనీ నిర్మించిన 'సౌదామిని' అనే జానపద ద్విభాషా చిత్రం కోసం ఆరుద్ర 'చూలాలు సీతమ్మ కానలకు నడిచె' అనే పాటను తొలిసారిగా రాశారు. తెలుగుభాషా సంప్రదాయం తెలియని సంగీత దర్శకుడు ఎస్వీ వెంకటరామన్ మాండు రాగంలో బాణి కడితే ఆరుద్ర పాట అందులో ఇమడక పోవడంతో సముద్రాల చేత 'కుందరదన వినవే రామకథ' అని మార్చి రాయించడం జరిగింది. సౌదామిని చిత్రానికి ఆరుద్ర మరికొన్ని పాటలు రాసినప్పటికీ పేరు ప్రఖ్యాతులు మాత్రం సముద్రాలకే దక్కాయి. సౌదామని చిత్రానికి పాటలతోపాటు సింహభాగం మాటలు కూడా ఆరుద్రే రచించారు. ఆ తరువాత హెచ్.ఎం. రెడ్డి నిర్దోషి చిత్రానికి ఆరుద్ర రాసిన పాటను వాడుకున్నారు. ఆ పాట మాత్రం శ్రీశ్రీ పేరుతో చలామణి అయింది. అలా ఆనాటి ప్రముఖ కథానాయకుడు నాగయ్య దృష్టిలో పడి 'బీదలపాట్లు' చిత్రానికి కొన్ని పాటలు రాసే అవకాశం ఆరుద్ర పొందారు. అనంతరం 9డిసెంబర్ 1950లో విడుదలైన పక్షిరాజావారి బీదలపాట్లు చిత్రంలో ఆరుద్ర రాసిన పాటలకు వెండితెర సాక్ష్యంగా నిలవడంతో 'ఓ చిలుక రాజా! నీపెళ్ళెప్పుడయ్యా? నీ పెళ్ళికి నాట్యం చేస్తాను' అనేది ఆయన తొలి పాటగా గుర్తించడ జరిగింది. బీదలపాట్లు తర్వాత కమల్ ఘోష్ దర్శకత్వంలో వచ్చిన 'పరోపకారం' చిత్రానికి మాటలు రాసారు ఆరుద్ర. సినీరంగంలో పాటల రచయితగా, అనువాద చిత్ర రచయితగా పేరు పొందిన మేనమామ శ్రీశ్రీ ఆరుద్రపై ఉన్న అభిమానంతో రాజ్‌కపూర్ 'ప్రేమ లేఖలు' చిత్రానికి మాటలు పాటలు రాసే అవకాశం ఇప్పించారు. అనంతరం ఆరుద్ర పేరు ఇంటింట మారు మ్రోగిపోయింది.

**ఆరుద్ర రచించిన భక్తి-రక్తి సినీ గీతాలు...** ఆరుద్రకు తొలుత డబ్బింగ్ చిత్రాలలోనే అవకాశం వచ్చింది. ఆ కారణంగా వందలాది డబ్బింగ్ చిత్రాలకు ఆయన మాటల, పాటలు రాశారు. ఆ తరువాత ఆరుద్ర అనేక పౌరాణిక సినిమాలకు కూడా పాటలు రాశారు. చెంచులక్ష్మి చిత్రంలో నారదుడు పాడిన 'కరుణాలా వాలా ఇది నీకు మేలా' అనే పాటను అద్భుతంగా అంత్య ప్రాసలతో ఆదుకుంటూ రాశారు. బాలభారతంలో నారాయణ నీలీల నవరస భరితం, సంపూర్ణ రామాయణంలో సీతారాముల కల్యాణం చూచిన వారిదె వైభోగం, అందాలరాముడు చిత్రంలో పలుకే బంగారామాయేలే కోదండరామా అనే పాటను, శ్రీరామాంజనేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, మేలుకో రఘురామా, యశోదకృష్ణలో నోముపండిది, మా నోము పండిది, భక్తకన్నప్ప చిత్రంలో శ్రీకాళహస్తీశ్వరా హరహర కరుణించి ననుబ్రోవరా అనే పాట, మీనా చిత్రంలో శ్రీరామనామాలు శతకోటి, ఒక్కొక్క పేరు బహుతీపి ఇత్యాది అనేక పాటలు ఆరుద్ర రాసి ప్రజల ప్రశంసలందుకున్నారు. భక్తి పాటలే కాక రక్తి పాటలు సైతం ఆరుద్ర అద్భుతంగా రాశారు. రౌడీలకు రౌడీలు చిత్రంలో ఏస్కో కొకకోలా ఏస్కో రమ్ము సారా అనే పాట, దేవుడుచేసిన మనుషులు చిత్రంలో మసకమసక చీకటిలో మల్లెతోట వెనకాల మాపటేల కలుసుకో అనే పాట, నేరం నాదికాదు ఆకలిది చిత్రంలో డైమండ్‌రాణి గులాబి బుగ్గ నీదే, ఛైర్మన్ చలమయ్య చిత్రంలో ఏస్కో బుల్లోడా నాటు సారా, దేవుడమ్మ చిత్రంలో తాగాలి రమ్ము మనందరమ్ము, చిట్టితమ్ముడు చిత్రంలో ఏస్కో నారాజా ఏస్కో ఆకేస్కో, వక్కేస్కో పాట, కొరడారాణి చిత్రంలో తాగినోడి మాట మంచినీళ్ళ మూట, శ్రీమంతుడు చిత్రంలో మొదటి పెగ్గులో మజా, వేడి ముద్దులో నిషా ఇత్యాది మైకం పాటలు రాసి ఆరుద్ర యువతను ఉర్రూతలూగించారు. ప్రజల్లో సామాజిక స్పృహను కలిగిస్తూ 'పవిత్రబంధం' సినిమాలోని 'గాంధీ పుట్టిన దేశమాయిది' అనే పాట, దేశద్రోహులు చిత్రంలో 'జగమే మారినది మధురముగా ఈవేళ అనే పాటలు రాశారు. ఆనందనిలయం చిత్రంలో పదిమందిలో పాట పాడినా అనే పాటలను ఎన్నిసార్లు విన్నా మళ్ళీ మళ్ళీ వినాలనిపిస్తాయి. పెళ్ళిపుస్తకంలో పెళ్ళి తంతును గురించి వివరించి చెప్పే పాట శ్రీరస్తు.... శుభమస్తు. ఇప్పటికీ ప్రతి పెళ్ళి మంటపాన మారుమ్రోగుతూనే ఉంటుంది. ఇంకా పెంకి పెళ్ళాం, ఉయ్యాల జంపాల, బందిపోటు, బాల రాజుకథ, ఆంధ్రకేసరి, అత్తా ఒకింటి కోడలే, ఎం.ఎల్.ఏ., అందాల రాముడు, ముత్యాల ముగ్గు, గోరంత దీపం, ఇద్దరు మిత్రులు, ఆత్మీయులు, ఆత్మ గౌరవం ఇత్యాది అనేక చిత్రాలకు పాటలు రాసిన ఆరుద్ర తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.రగిలింది విప్లవాగ్ని ఈ రోజు అంటూ అల్లూరి సీతారామరాజుకు రాసిన పాట కూడా గొప్పగా వుంటుంది. సినిమా పాటల తీరు మారి విలువలు తగ్గిపోతున్న దృష్ట్యా ఒక సందర్భంలో వాటిని రాయడం విరమించుకున్నారు. 150 చిత్రాలకు మాటలూ, 500 చిత్రాల్లో నాలుగు వేలకు పైగా పాటలు ఆరుద్ర రాశారు.

**సూపర్‌స్టార్ కృష్ణతో అనుబంధం...** సూపర్‌స్టార్ కృష్ణ సొంత నిర్మాణ సంస్థలో నిర్మించి, నటించిన మోసగాళ్ళకు మోసగాళ్ళు చిత్రం తెలుగులో తొలి కౌబోయ్ సినిమా. ఈ చిత్రానికి కథను సమకూర్చింది ఆరుద్రనే. ఆరుద్ర దంపతులకు ఆంగ్ల సాహిత్యంతో పాటు, ప్రపంచ సినిమాలతోనూ పరిచయం ఉంది.

(మిగతా 8వ పేజీలో)



సహధర్మచారిణి శ్రీమతి రామలక్ష్మితో



**భక్తి రస గీతాలు...** భక్తి రస గీతాలు రాయడంలో దాశరథిది అందెవేసిన చేయి. అందువల్ల ఇటువంటి కథను తయారు చేయగలిగారు. ఆ సినిమా ఊహలకు అందని విధంగా సూపర్ డూపర్ హిట్ కావడంతో కృష్ణ ఇమేజ్ అద్భుతంగా పెరిగింది. అందువల్ల కృష్ణతో పాటు ఆయన సోదరులకు కూడా ఆరుద్ర దంపతులంటే ఎన లేని గౌరవం. అప్పట్లో కారును ఉపయోగించడం సాధారణ విషయం కాదు. ఆరుద్ర దంపతులు ఎక్కడికి వెళ్ళినా పద్మా లయ స్టూడియో నుండి కారు పంపి ప్రయాణం ఏర్పాట్లు చేసేవారు. ఆ తరువాత విజయనిర్మల దర్శకత్వంలో విడు దలైన మీనా చిత్రంతో పాటు, దేవదాసు నిర్మాణ సమయంలో సైతం ఆరుద్ర రచనా పరంగానే కాక, ఓ కుటుంబ సభ్యుడిగా సహాయ సహకారాలను అందించారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ సంస్థలతో కూడా ఆరుద్రకు ఎంతో అనుబంధం ఉండేది. స్టార్‌డమ్‌కు తగ్గట్లు పాటలు రాసే పద్ధతిని ఆరుద్రయే తెలుగునాట ప్రవేశపెట్టారనే నానుడి ఉంది.

**అభ్యుదయ సాహిత్యం...** తెలుగు సాహిత్య ప్రపంచానికి ప్రాపంచిక దృష్టితోపాటు భౌతిక దృక్పథాన్ని పరిచయం చేసిన సాహితీ ఉద్యమం అభ్యుదయ సాహిత్యం. అభ్యుదయ సాహిత్యంలో పరిచయం అవసరం లేని సాహితీమూర్తుల్లో ఆరుద్ర ఒకరు. వివిధ రంగాల్లోనే కాక వివిధ ప్రక్రియల్లో ఆరితేరిన అరుదైన వ్యక్తి ఆరుద్ర. ఆరుద్ర ఆవేశం కంటే ఆలో చనతో కవిత్వం రాస్తారు. చమత్కారం, శబ్దాలంకారం, భావ వ్యక్తీకరణకు తోడ్పడేట్లు రాయటం ఆయన ప్రత్యేకత. ఆయన అభ్యుదయ కవితా చైతన్యాన్ని మరో మలుపు తిప్పారు. త్వమేవాహం, సినీవాలి, కూనలమ్మ పదాలు, ఇంటింటి పద్యాలు వంటి అనేక కావ్యాలతో పాటు వెన్నెల- వేసవి, దక్షిణవేదం, జైలుగీతాలు వంటి అనువాద రచనలు రాదారి బంగళా, శ్రీకృష్ణదేవరాయ, కాటమరాజు కథ వంటి అనేక రూపకాలుతో పాటు కొన్నికథలనూ, నవలలనూ కూడా రచించారు. వేమన వేదం, మన వేమన, వ్యాస పీఠం, గురజాడ గురుపీఠం, ప్రజాకళలో ప్రగతివాదులు వంటివి ఆరుద్ర సాహిత్య విమర్శనా గ్రంథాలు. రాముడికి సీత ఏమౌతుంది?, గుడిలో సెక్స్ వంటి రచనలు ఆరుద్ర పరిశీలనా దృష్టికి అద్దంపడతాయి. సంగీతం పైనా, నాట్యం మీద రచించిన అనేక వ్యాసాలు ఇతర కళల్లో ఆరుద్ర అభిలాషను పట్టి చూపిస్తాయి. చదరంగం పైన కొన్ని దశాబ్దాలకు పూర్వమే ఒక గ్రంథాన్ని ప్రకటించడం ఆరుద్రలోని మరో ప్రత్యే కత. ఇలా పలు రచనా ప్రక్రియలలో చేపట్టి, కవిత్వం- పరిశోధనా రెంటినీ వినియోగిస్తూ కవి పరిశోధకుడిగా నవ్యత కోసం పరితపించిన నిత్య శోధకుడు, హేతువాది ఆరుద్ర.

**ఆరుద్ర ఇతర రచనలు...** ఆరుద్ర ఇతర రచనలలో 'గాయాలు- గేయాలు', 'కూనలమ్మ పదాలు', 'వేమన్న వేదం', 'ఇంటింటి పజ్యాలు', 'పైలా పచ్చీసు', 'అరబ్బీ మురబ్బాలు' 'కె.రా.లక్ష్మి త్రిశతి' ఇత్యాదివి ప్రసిద్ధాలు. 'వెన్నెల-వేసవి', 'దక్షిణ వేదం' ఆయన అనువాద కావ్యాలు. 'సాలభంజిక', 'రాదారి బంగళా', 'శ్రీకృష్ణ దేవరాయ', 'కాటమరాయ' ఇత్యా దివి ఆయన నాటకాలు. 'నేచెప్పానుగా', 'ఊరు ఊరుకుంది', డిటెక్టివ్ కథలు (ఏడు సంపుటాలు), 'పలకల వెండి గ్లాసు' ఇత్యాది డిటెక్టివ్ నవలతో పాటు మరో ఏడు అపరాధ పరిశోధక నవలలు, 'రాముడికి సీత ఏమౌతుంది?', 'గుడిలో సెక్స్' సంచలనాత్మక పరిశోధన వ్యాసాలు, చదరంగ పుస్తకం, 'సినీ మినీ కబుర్లు'. 'తిరుక్కురళ్' అనువాదం ఇవన్నీ ఆరుద్ర కలాన్ని హలంగా మార్చి చేసిన సాహిత్య సేద్య పంటలే. దాదాపు 2500పాటలు వ్రాసిన ఆరుద్ర పాటలు రాసిన చివరి చిత్రం 1996లో రాసిన "పెళ్ళికొడుకు". ఆ తరువాత సినిమా పాటలపై విముఖతతో ఆరుద్ర పాటలు వ్రాయలేదు.

**త్వమేవాహం:** త్వమేవాహం, కూనలమ్మ పదాలు, సినీవాలి, ఇంటింటి పద్యాలు ముఖ్యమైనవి. త్వమేవాహం, కూనలమ్మ పదాలు ఆరుద్రకు చాలా పేరు తెచ్చిన కావ్యాలు. త్వమేవాహం అంటే నీవే నేను అని అర్థం. ఈ కావ్యానికి మూలం తెలంగాణ పోరాటం. తెలంగాణా పోరాట ఇతివృత్తంతో దీన్ని రాశారు. త్వమేవాహం అనే కావ్యాన్ని ఆరుద్ర 1948లో రచించినప్పటికీ 1949లో ఈ గ్రంథం స్వతంత్ర పత్రికలో ప్రచురితమైంది. త్వమేవాహం కావ్యాన్ని విమర్శకులు అతి నవ్య అభ్యుదయ కావ్యంగా పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం అంశంగా రాసిన ఈ కావ్యానికి 'తెలంగాణ' అనే శీర్షికను పెట్టాలనుకున్నారు. అయితే శ్రీశ్రీ ఆ విషయం తెలుసుకొని ఏనుగుమీద ఏనుగు అని పేరు రాస్తే ఎట్లా ఉంటుందో, ఈ పుస్తకానికి తెలంగాణ అని పేరు పెడితే అట్లాగే ఉంటుంది అని చమత్కరించారట. అప్పుడు 'త్వమేవాహం' అని శీర్షికగా పెట్టారు. ఆరుద్ర రాసిన 'త్వమేవాహం' తెలుగు సాహిత్యలోకంలో ప్రభంజనంలా దూసుకొచ్చింది.

'లాఠీలు, బందూకులు మాటలు చెప్పించలేవు తిరుగుబాటు తోటల్లోన విరగకాయు పళ్ళలాగ ఎంత మమ్ము బాధిస్తే అంత ఎర్రనౌతాము' అంటూ ఎర్రజెండా రెపరెపలను తలుచుకొని పోరాట కవిత్వాన్ని అందించారు. ఆ కావ్యం అత్యంత జనాదరణ పొందింది.

**సినీవాలి:** ఇది 1960లో ప్రచురితమైన అభ్యుదయ కావ్యం. ఈ కావ్యానికి కాటూరి పీఠికను రాశారు. దీన్ని సినీ నటుడు జగ్గయ్యకు అంకితమిచ్చారు. సినీవాలి అంటే అమావాస్యనాటి అరుదైన చంద్రరేఖ అని అర్థం.

కూనలమ్మ పదాలలో కొన్ని: 'భార్య పుట్టినరోజు, భర్త మరచిన రోజు, తగ్గేనసుకో మోజు, ఓ కూనలమ్మ', 'తాగుచుండే బుద్ధి, తరుగుచుండే కొద్ది, మెదడు మేయును గడ్డి, ఓ కూనలమ్మ', కూనలమ్మ పదాలు అనే గ్రంథాన్ని 1964లో ఆరుద్ర రచించారు. ఇందులో 152 చమత్కార పద్యాలు ఉన్నాయి. సమాజానికి సంబంధించిన అనేక అంశాలు ఇందులో ఉన్నాయి.

**ఆరుద్ర కొటేషన్లు ...** ఆరుద్రను ఇలాంటి ఏ కొన్ని పాటలతోనైనా పరిచయం చేయొచ్చు లేదా ఒకే ఒక్క వాక్యంతోనూ స్ఫురణకు తేవొచ్చు. 'టెక్నిక్ లేని కవిత్వాన్ని నేను ఊహించలేను'. 'జీవితం రేడియో సెట్టు, భర్త ఏరియల్, భార్య ఎర్తు'. 'శ్రీమంతుడిని ప్రేమించడానికి ఆశపడుతుంది ఆధునిక నగరం', 'నువ్వు ఎక్కదలుచుకున్న రైలు జీవితకాలం లేటు' ఇత్యాది జీవిత సత్యాలను ఆరుద్ర తన రచనలలో చెప్పారు. వీటితోపాటు ఆరుద్ర అనేక కొటేషన్లు చెప్పారు. కవితకోసం నేను పుట్టాను-కాంతికోసం కలం పట్టాను, మా స్వాతంత్ర్యం మేడిపండు-మన దరిద్రం రాచపుండు ఇత్యాదివి ఆయన చెప్పారు.

శ్రీశ్రీ చిరునామానే తన చిరునామాగా చెప్పుకున్న కవి ఆరుద్ర. శ్రీశ్రీ, ఆరుద్ర ఇద్దరూ కలిసి రుక్కుటేశ్వర శతకం రచించారు. ఛందస్సులతో అద్దమైన చాకిరీ అద్దంగా చేయించుకోగల సంవిధాన విధాత ఆరుద్ర అని శ్రీశ్రీ ప్రశంసించారు. త్వమేవాహం కావ్యాన్ని చదివిన శ్రీశ్రీ ఇక నేను పద్యాలు రాయక పోయినా పరవాలేదు అని ఆరుద్రను ప్రశంసిస్తూ అన్నారు. ఆర్. నరసింహారావు అనే వ్యక్తి ఆరుద్రపై పరిశోధన చేసి 'అభ్యుదయ కవిత్వంలో ఆరుద్రత' అనే సిద్ధాంత గ్రంథాన్ని రాశారు. ఆరుద్ర పండితుడు, సహృదయుడు, కవి, సంసారి, విశ్వమందూ, సంసారమందూ విలీనమై కూడా వాటిని అంటించుకోని విచిత్ర వ్యక్తి ఆరుద్ర అని తేన్నేటి హేమలత అన్నారు.

**కవితా సంకలనాలలో ముఖ్యమైనవి:** గాయాలు-గేయాలు, పైలా పచ్చీసు, ఏటికేదారి.

**సినీపాటల సంకలనం:** కొండగాలి తిరిగింది 'రాముడికి సీత ఏమౌతుంది?' లాంటి ఆసక్తికర శీర్షికతో సకల రామాయణాల్ని తవ్విపోశాడాయన. రామాయణం గురించి ఎక్కువగా పరిశోధనాత్మకంగా చదివి 'రామునికి సీత ఏమవుతుంది?' అనే సంచలన గ్రంథాన్ని రచించారు. శ్రీకృష్ణుడు అసలు సిసలు ఆంధ్రుడనీ, ఏకలవ్యుడు కుంతీదేవి అక్క కొడుకనీ, పుత్రికకూ, కుమార్తెకూ భేదముందనీ, పుత్రిక అంటే సహోదరులు లేనిదనీ, కుమార్తె అంటే తోడబుట్టినవారిని కలిగినదనీ తేల్చిచెప్పారు.

వ్యాస సంకలనం: ఆరుద్ర వ్యాసపీఠ,

పద్య కవిత్వ: శుద్ధ మధ్యాక్కరలు

నాటికలు: ఉద్గీత (గేయనాటిక), రాదారి బంగళా, సాలభంజికలు (నాటికల సంపుటి)

**అనువాదాలు:** వీర తెలంగాణ విప్లవ గీతాలు పేరుతో ఆంగ్లం నుండి తెలుగులోకి అనువదించారు. వెన్నెల వేసవి గ్రంథాన్ని తమిళం నుండి అనువదించారు. కబారు భావాలు-బట్వాడా ఆరుద్ర గ్రంథాన్ని హిందీ నుండి అనువదించారు.

'సినీవాలి', 'ఇంటింటి పద్యాలు', 'గాయాలు-గేయాలు', 'పైలాపచ్చీసు', ఇవి కాక రాయడం ప్రక్కన పెడితే, చదవడానికే జీవితకాలం చాలదనిపించే బృహత్తరమైన 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' ఆయన పరిశోధనాశక్తికి పరాకాష్ఠ. సంస్థలుగా మాత్రమే చేయగలిగిన పనిని ఆరుద్ర ఒక్కరే పూనుకుని పూర్తిచేశారు.

**పరిశోధనా గ్రంథం సమగ్ర ఆంధ్ర సాహిత్యం...** మార్క్సిస్టు దృక్పథంతో పరిశోధన, అధ్యయనం చేసిన ఆరుద్ర సమగ్ర ఆంధ్ర సాహిత్యం అందుకు తలమానికమైంది. సామాన్యుడికి సాహిత్య చరిత్ర తెలియదానికి తాను ఈ మహా భారం వేసుకున్నానని వినయంగా చెబుతూ వచ్చిన ఆయన వాస్తవంలో పండితులకు కూడా గొప్ప వనరు సమకూర్చారు. దాన్ని రాసే సమయంలో తీరిక లేకపోవడం వల్లనే గడ్డం చేసుకోవడం మానేసి పెంచేశానని సరదాగా చెబుతుండేవారు. ఆయన సాహితీ జీవితం ఒక ఎత్తు అయితే తెలుగు సాహిత్య చరిత్రను "సమగ్రాంధ్ర సాహిత్యం" పేరుతో రెండు దశలుగా రచించటం మరోఎత్తు. సమగ్ర ఆంధ్ర సాహిత్యం (13 సంపుటాలు) ఆరుద్ర పరిశోధనాదృష్టికి పరాకాష్ఠ. దీనికోసం మేధస్సునే కాకుండా, ఆరోగ్యాన్ని కూడా ఖర్చుపెట్టాడు. ముందుగా 12 భాగాలుగా వ్రాయగా ఎమెస్కో వారు ప్రచురించారు. ఆతరువాత 'కుంఫిణీ యుగం' నుంచి 'ఆధునిక యుగం' వరకు మరో ఐదు సంపుటాలను రచించి, మొదటి 12 భాగాలను 8కి కుదించి వాటికి ఈ ఐదు కలిపి మొత్తం 13 భాగాలను ప్రజాశక్తి ప్రచురణలద్వారా తెలుగు జాతికి అందాయి. ఈ "సమగ్రాంధ్ర సాహిత్యం" ఆరుద్ర తెలుగు జాతికిచ్చిన మహత్తర కానుక. ఆరుద్ర నాట్యశాస్త్రం పై పరిశోధనా వ్యాసాలు, చదరంగం పై ప్రామాణిక గ్రంథం వ్రాసారు.

(మిగతా వచ్చేవారం)




– షేక్ అబ్దుల్ హకీం జాని,
తెనాలి. 9949429827



భూతద్దం భాస్కర్ నారాయణ, ప్రసన్నవదనం లాంటి చిత్రాలతో ఆడియన్స్‌కి దగ్గరైంది హీరోయిన్ రాశి సింగ్. ముఖ్యంగా భూతద్దం భాస్కర్ నారాయణ చిత్రంలో ఈ బ్యూటీ అందాల ఆరబోత వేరే లెవల్లో ఉంటుంది. ఇక సోషల్ మీడియాలో అయితే రాశి గ్లామర్ ట్రీట్ గురించి చెప్పనే అక్కర్లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి పిచ్చ క్రేజ్ ఉంది. దీనికి ప్రధాన కారణం రాశి సింగ్ గ్లామరే. మోడ్రన్ డ్రెస్ వేసినా, చీర కట్టినా గ్లామర్ ట్రీట్ విషయంలో తగ్గేదేలే అన్నట్లుగా ఉంటుంది రాశి. ఇక తాజాగా ముంబై బీచ్‌లో చీరలో అందాలు ఆరబోస్తూ మతులు పోగొట్టింది. నాభి అందాలు చూపిస్తూ రెచ్చిపోయింది.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య
చిత్ర
www.suryaa.com
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025




ఖుషీ కపూర్ తొలి చిత్రం థియేటర్‌లో ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ఆసక్తికరంగా ఎదురు చూస్తోంది. ది అర్చీస్ తో నటిగా ప్రవేశించిన అమ్మడు అటుపై పూర్తి స్థాయి హీరోయిన్ గా సినిమా చేయడానికి చాలా సమయం తీసుకుంది. చివరిగా ఇబ్రహీం అలీఖాన్ కి జోడీగా %-%నదానియన్%-% చిత్రంలో హీరోయిన్ గా ఎంపికైంది. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ చిత్రాన్ని శౌనా గౌతమ్ తెరకెక్కిస్తున్నారు. జాన్వీ కపూర్ ని హీరోయిన్ గా పరిచయం చేసిన కరణ్ జోహార్ ఈ చిత్రాన్ని కూడా నిర్మిస్తున్నారు. అలా అక్కా-చెల్లెల్ల జీవితంలో కరణ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. అయితే ఈసినిమా థియేటర్లో రిలీజ్ అవుతుందని ఖుషీ కపూర్ ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తుంది.

టాలీవుడ్‌లో ఫేడ్ అవుట్ అయిన హెబ్బాపటేల్ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. రీసెంట్‌గా కలర్‌ఫుల్ దుస్తులు వేసుకొని దిగిన ఫోటోలతో పాటు ఆమె పోస్ట్ చేసిన కామెంట్ నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది. టాలీవుడ్‌లో కుమారి 21Fతో నాటీ గర్ల్ పాత్రలో ఆకట్టుకున్న అమ్మడు ..తర్వాత వరుస ఫ్లాప్‌లు ఎదురవడంతో హీరోయిన్ అవకాశాలు లేకుండా పోయాయి. హెబ్బాపటేల్ రీసెంట్‌గా షేర్ చేసిన ఫోటోలకు కుర్రాళ్లు కొంటె కామెంట్స్ షేర్ చేస్తున్నారు.





బేబి దమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్‌టైన్మెంట్స్ -శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర - ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. "ఎర్రచీర - ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. శివరాత్రి కానుకగా "ఎర్రచీర - ది బిగినింగ్" గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కావలసి ఉంది. అయితే టెక్నికల్ కారణాలతో సినిమా రిలీజ్ వాయిదా వేశారు. వేసవి కానుకగా ఈ సినిమాని ఏప్రిల్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సుమన్ బాబు మాట్లాడుతూ సినిమా చూసిన వారందరూ అద్భుతంగా ఉందని కొనియాడారని అన్నారు. సినిమా ఆలస్యం కావచ్చు కానీ కంటెంట్ మాత్రం కంటెంట్ ఖతర్నాక్ గా ఉందని చూసినవారు అందరూ అంటున్నారు అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.





ఆండ్రియా జెరెమియా

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజిల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి ఇక్కడ రా సాంగ్ రిలీజ్ చేశారు. డి. ఇమ్మాన్ ఈ సాంగ్ ని ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్ నెంబర్ గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచిగా వున్నాయి. ఈ పాటని ఆండ్రియా జెరెమియా పాడటంతో పాటు పెర్ఫార్మ్ చేయడం విశేషం. ఈ సాంగ్ లో ఆండ్రియా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్' చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'విరుమండి' ఫేమ్ అభిరామి, 'వత్తికూచి' ఫేమ్ దిలీపన్, 'మద్రాస్' ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. వారి పేరు మీద ఈ అవార్డ్ ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను'అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. శ్రుతిలయ సీల్ వెల్ కార్పోరేషన్-కళాకారుల ఐక్యవేదిక సమక్షంలో ప్రముఖ నటీమణి, దర్శకురాలు విజయనిర్మల జయంతి సందర్భంగా ప్రముఖ రచయిత దర్శకులు జంధ్యాల 75 సం.ల వజ్రోత్సవ సంచిక ఆవిష్కరణ తో పాటు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ 2025ని బహుకరించారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికె సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా జహారయ్యారు. హీరో మంచు విష్ణు, శివబాలాజీ, పవిత్ర లోకేష్, జంధ్యాల అన్నపూర్ణ, శ్రీలక్ష్మీ, ప్రదీప్, సాయినాథ్ తో పాటు అనేక మంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొనారు. విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ గ్రహీత డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. సభకు నమస్కారం. జంధ్యాల పుస్తక ఆవిష్కరణలో పాల్గోవడం చాలా ఆనందంగా వుంది. అలాగే నేను విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. అత్యధిక సినిమాలు తీసిన మహిళా దర్శకురాలిగా రికార్డ్ సృష్టించారు. వారి పేరు మీద ఈ అవార్డ్ ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను. ఇలాంటి అవార్డ్ నాకు అందించిన నరేష్ గారు ధన్యవాదాలు. నరేష్ గ్రేట్ సన్, వారి అమ్మగారి పేరు మీద ఈ అవార్డ్ ని కొనసాగించడం చాలా ఆనందంగా వుంది. జంధ్యాలకి నేను ఏకలవ్య శిష్యుడిని. ఆయన సినిమాలు చూస్తూ కామెడీ టైమింగ్ నేర్చుకున్నాను. నేను కామెడీ పండిస్తున్నానంటే ఆ క్రెడిట్ జంధ్యాలకి దక్కుతుంది. నవ్వు ద్వారా ప్రజలు దగ్గరైనందుకు గర్వంగా ఫీలౌతున్నాను. వరుస హిట్స్ కొడుతున్నాను. ఇంకా పీక్స్ రాలేదని భావిస్తున్న తరుణంలో 2025 లో సంక్రాంతి వస్తున్నాం లాంటి ఓ హాస్య ప్రధానమైన సినిమాతో దేవుడు ఓ అద్భుతమైన సినిమా ఇచ్చాడు. నరేష్ గ్రేట్ పర్సన్. ఆయనతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా చేయడం ఆనందంగా వుంది. మళ్ళీ ఆయనతో కలసి పని చేయాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్ యూ'అన్నారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికె మాట్లాడుతూ.. సభకు నమస్కారం. ఒక ఆలయానికి ధ్వజస్థంభం వుంటుంది. అది సూపర్ స్టార్ కృష్ణ . ఆయన నా జీవితానికి దేవుడు. నాకు ఇద్దరు గురువులు.. అమ్మ విజయనిర్మల, జంధ్యాల.





అర్జున్ రెడ్డి సినిమాలో అమాయకపు యువతిగా కనిపించిన షాలిని పాండే.. ఆ సినిమా సినిమా సక్సెస్ తర్వాత వరుసగా ఛాన్స్‌లు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పించిన ఈ వయ్యారి భామ. ఇప్పుడు సినిమాల స్పీడ్ తగ్గించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన అర్జున్ రెడ్డి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది అందాల ముద్దుగుమ్మ షాలిని పాండే. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది ఈ వయ్యారి. రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి అలరించింది. అర్జున్ రెడ్డి సినిమాలో అమాయకపు యువతిగా కనిపించిన షాలిని పాండే.. ఆ సినిమా సినిమా సక్సెస్ తర్వాత వరుసగా ఛాన్స్ లు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పించిన ఈ వయ్యారి భామ. ఇప్పుడు సినిమాల స్పీడ్ తగ్గించింది. ఇక ఈ అమ్మడు తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది. కానీ అక్కడ కూడా అంతగా అవకాశాలు అందుకోలేకపోయింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా అనుష్క నటించిన నిశ్శబ్దం సినిమాలో కీలక పాత్రలో కనిపించింది. అవకాశాలు లేకపోయినా సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చేసే రచ్చ అంతా ఇంతా కాదు. అర్జున్ రెడ్డి సినిమాలో అమాయకంగా కనిపించిన ఈ బ్యూటీ.. సోషల్ మీడియాలో అందాలతో ఓ రేంజ్‌లో గత్తర లేపుతోంది.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaffa.com




సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా పరిచయం అయ్యింది తేజస్వి మదివాడ. ఆ సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా తన క్యూట్ నటనతో ఆకట్టుకుంది. ఆ తర్వాత మనం, నితిన్ హార్ట్ ఎటాక్ సినిమాల్లో అవకాశాలు అందుకుంది. చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఐస్‌క్రీం చిత్రంతో హీరోయిన్‌గా మారి ఆకట్టుకుంది. ఆ తర్వాత ఈ చిన్నది వరుసగా సినిమాలు చేసి మెప్పించింది. హీరోయిన్ గా కొన్ని సినిమాలు, అలాగే సెకండ్ హీరోయిన్ గా మరికొన్ని సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. హీరోయిన్స్ ను బీట్ చేసే అందాలు ఉన్న ఈ అమ్మడు ఎందుకో అంతగా క్లిక్ అవ్వలేదు. ఓ వైపు సినిమాలతో పాటు ఇప్పుడు వెబ్ సిరీస్ ల్లోనూ నటిస్తుంది ఈ భామ. తెలుగులో బిగ్ బాస్ గేమ్ షోలో రెండు సీజన్స్ లో పాల్గొంది తేజస్వి. బిగ్ బాస్ లో తన ఆటతో పాటు అందంతోనూ కవ్వించింది. అదేవిధంగా 2024లో రియాలిటీ రాణీస్ ఆఫ్ ది జంగిల్ షోలో పాల్గొంది. ఇటీవలే ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహాలో స్ట్రీమింగ్ అవుతున్న అర్థమైందా అరుణ్ కుమార్ సీజన్ 2 లో నటించి మెప్పించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ హాట్ బ్యూటీ తాజాగా కొన్ని ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలు కుర్రాళ్లను కట్టిపడేస్తున్నాయి.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025




మోక్షా యాక్షన్



అక్షరా సింఘ్

సూర్య చిత్ర










సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
సిమ్రన్ కౌర్